నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు





## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అధ్యక్షులు

హైదరాబాద్, రాంనగర్ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 12

**అఖిల భారత పద్మశాలి మ్యారేజ్** బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ మహిళా ప్రధాన కార్యదర్శి బొద్దుల రమాదేవి అనారోగ్యంతో బాధపడుతుందన్న విషయం తెలుసుకున్న అసోసియేషన్ అధ్యక్షులు గుండేటి సదానందం రమాదేవి ఇంటికి వెళ్లి ఆమె యొక్క అనారోగ్య సమస్యలను తెలుసుకుని వారికి ధైర్యాన్ని అందించారు. ఆమె కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు పుట్టబత్తిని పద్మావతి ప్రధాన కార్యదర్శి భామిని రఘుపతి వారి యొక్క ఆరోగ్యం పట్ల బాధపడకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు. మన యొక్క సొసైటీ కి మీ యొక్క సేవా సహకారాలు పట్ల అందించాలని మీరు మీ కుటుంబ సభ్యులు అందరు బాగుండాలని ఆ యొక్క భగవంతుని ప్రార్థిస్తున్నామని సొసైటీ సభ్యులు కోరుకోవడం జరిగింది.

## దళితులకు 18 శాతం రిజర్వేషన్ పెంచాలి

### దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ



వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):

**దళితులకు 18 శాతం రిజర్వేషన్** పెంచాలని దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గంధం సుమన్ మాదిగ డిమాండ్ చేశారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధిగా నియమితులైన నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిని సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో గంధం సుమన్ తో పాటు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బండి అజయ్ మాదిగలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణలో దళితులు 59 ఉప కులాలుగా ఉన్నారని మిగతా 2లో..

## ఆర్టీసీ బస్సు లేక ప్రయాణికుల అవస్థలు

- ప్రజావాణిలో కలెక్టర్ గౌతమ్‌కి వినతి పత్రం అందజేసిన ఎక్స్ ఎంపీపీ కొమ్ము శ్రీనివాసరావు

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగీ ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 12:

కొనిజర్ల,చింతకాని బోనకల్లు మండలాల్లో పలు గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీస్ లేక విద్యార్థులు, వికలాంగులు ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అవసరాలను ఈరోజు మధిరలో రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ గౌతంకు బోనకల్ మండలం గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి ఎంపీపీ కొమ్ము శ్రీనివాసరావుతో పాటు గ్రామస్తులు సోమవారం ఖమ్మం వయా కొనిజర్ల మీదుగా బోనకల్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కలెక్టర్ గౌతమ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొమ్ము మిగతా 2లో..





# ఆర్టీసీ బస్సు లేక ప్రయాణికుల అవస్థలు

(మొదటిపేజీ తరువాయి..)

శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆటోలు కూడా సరిగా టైంకి లేకపోవడంతో సౌకర్యాలు సరిగా లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని. గతంలో ఖమ్మం డిపో నుంచి కొనిజర్ల మీదుగా బసవపురం బసవాపురం గోపవరం రెడ్డిగూడెం పెద్ద మునగాల చిన్న మునగాల నాగిలిగొండ పొద్దుటూరు తూటికుంట్ల లక్ష్మీపురం గోవిందాపురం ఎల్ గార్లపాడు రావినూతల బోనకల్లు గ్రామాల మీదుగా గత నాలుగు సంవత్సరాల క్రితం వరకు ఎంతో మంది ప్రయాణికులు బస్సు రాకపోకలు సాగించేవారు. కరోనా సమయంలో ఈ రూట్లో నడిచే ఆర్టీసీ బస్సులను రద్దు చేయడంతో అప్పటి నుండి ఇప్పటి వరకు వివిధ గ్రామాల నుండి నిత్యం కళాశాలకు వెళ్లే విద్యార్థులు, పట్టణాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రధానంగా ఈ రూట్లో దాదాపు 20 గ్రామాల నుండి విద్యార్థులు, ప్రయాణికులు ప్రయాణాలు చేస్తుంటారు.ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ఆటోలపై ప్రయాణాలు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సులలో అయితే సురక్షిత ప్రయాణంతో పాటు ఛార్జీల భారం లేకుండా సరైన సమయానికి పట్టణాలకు చేరే వాళ్ళమని,బస్సు సర్వీసులు లేకపోవడంతో ఆటోలపై ఎక్కువ గా ప్రయాణాలుచేస్తున్నారని, మరోవైపు సమయానికి చేరలేకపోతున్నామని, విద్యార్థులు ప్రయాణికులు వాపోతున్నారు . ఇట్టి ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా జిల్లా కలెక్టర్ గౌతమ్ వెంటనే స్పందించి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి వివిధ గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులతో మాట్లాడటం జరిగినది . కలెక్టర్ గారు స్పందించిన తీరు బాగుంది అని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత, సహకార సంఘం అధ్యక్షులు మాది నేను వీరభద్రం,సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి వేమునూతల లక్ష్మణరావు కోట కాటయ్య పొన్నం రాంబాబు కళ్యాణపు శ్రీనివాసరావు కళ్యాణపు బుచ్చయ్య మంద సత్యానందం, తమ్మరపు లక్ష్మణ్, షేక్ మదర్ పాల్గొన్నారు.

# దళితులకు 18 శాతం రిజర్వేషన్ పెంచాలి

(మొదటిపేజీ తరువాయి..)

పెరిగిన జనాభాకు అనుగుణంగా 18 శాతం రిజర్వేషన్ పెంచి ధ్యా ఉద్యోగ ఉపాధి ఆర్థిక రాజకీయ రంగాలలో ముందుండేలా ప్రభుత్వం తరపున కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మల్లు రవి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల తర్వాత తాను నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికై పార్లమెంటులో మాదిగ జాతి కోసం తప్పకుండా పోరాడతానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## ఛలో నల్లగొండను విజయవంతం చేయాలి

- మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు
- నాడు రాష్ట్ర సాధన కోసం.. నేడు రాష్ట్ర హక్కుల కోసం..



**మిర్యాలగూడ ఫిబ్రవరి 12 (నేటి ఫోకస్ న్యూస్):** కృష్ణా జలాలు, కే.ఆర్.ఎం.బీ కి అప్పగించడం పై వాస్త వాలను రాష్ట్ర ఆయకట్టు ప్రాంత ప్రజలకు వివరించడమే లక్ష్యంగా కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కుల సాధనే లక్ష్యంగా బీ.ఆర్.ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ. కే.సీ.ఆర్ 13-02-2024 (మంగళవారం) నాడు మధ్యాహ్నం 2:00గంటలకు నల్లగొండ జిల్లా కేంద్రం బైపాస్ రోడ్డు నందు నిర్వహించు భారీ బహిరంగ సభకు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి బీ.ఆర్.ఎస్ పార్టీ ప్రజాప్రతి నిధులు, బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కుల సాధనలో భాగస్వాములు కావాలని మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పిలుపునిచ్చారు.





## గిరిజన సేవా, ఉద్యోగ, యువజన సంఘం

# నూతన కార్యవర్గం ఎన్నిక

- సేవా సంఘం అధ్యక్షులు లచ్చు నాయక్ ప్రధాన కార్యదర్శి దగ్గ నాయక్..
- ఉద్యోగ సంఘం అధ్యక్షులు శంకర్ రాథోడ్,ప్రధాన కార్యదర్శి రాజగోపాల్..





**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్ భరత్ ఫిబ్రవరి 12**

అచ్చంపేట పట్టణంలోని గిరిజన భవనము దగ్గర ఆదివారం రోజున గిరిజన సేవా సంఘం మరియు ఉద్యోగ సంఘం మరియు యువజన సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. గిరిజన సేవా సంఘం కార్యవర్గం అధ్యక్షులుగా లచ్చు నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఆర్ దగ్గానాయక్, కార్య నిర్వహణ అధ్యక్షులుగా శత్రు నాయక్, కోశాధికారిగా నాగ నాయక్, ఉపాధ్యక్షులుగా ఎం శంకర్ నాయక్, వసరం నాయక్, ప్రచార కార్యదర్శి ఆర్ భరత్ నాయక్, సంయుక్త కార్యదర్శి రమేష్ నాయక్, శ్రీను నాయక్ హాంకియా నాయక్, శ్రీను నాయక్, రతన్ నాయక్, కార్యవర్గ సభ్యులుగా మూడవ రాములు నాయక్, ఆర్ కృష్ణ నాయక్, ఆర్ శ్రీరామ్ నాయక్, వి శ్రీను నాయక్, ఎల్ చందు నాయక్ ఎం రాంబాబు నాయక్, ఆర్ సాయి,వి నాగులు నాయక్ వి రాందాస్ ముఖ్య సలహాదారులు కొర్ర హాతీరాం నాయక్, ఎస్ బిచ్యనాయక్,పి మంగా నాయక్,కే తులసి రామ్ నాయక్, మంత్రియా నాయక్, కే రాములు నాయక్, ఆర్ రాజు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.

గిరిజన ఉద్యోగ సంఘం అచ్చంపేట తాలూకా గిరిజన ఉద్యోగ సంఘం అధ్యక్షులుగా శంకర్ రాథోడ్ ను, వర్కింగ్ ప్రెసిడెంట్గా బిశ్య నాయక్‌ను ప్రధాన కార్యదర్శిగా ఎస్ రాజగోపాల్ ను, ప్రచార కార్యదర్శిగా రూప్ల నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.

గిరిజన యువజన సంఘం అచ్చంపేట తాలూకా గిరిజన యువజన సంఘం అధ్యక్షులు వి నరసింహ్మా నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ జానకిరామ్ నాయక్, ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్ ఉపాధ్యాయులు జయరాం నాయక్, ప్రచార కార్యదర్శి ప్రేమ్ నాయకులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఈ ఎన్నిక గిరిజన ఉద్యోగ సేవా సంఘం రాష్ట్ర నాయకులు బిచ్చ నాయక్ మూడవ రాములు నాయక్ శ్రీరామ్ నాయక్ ధర్మానాయక్ మరియు గిరిజన నాయకుల ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా గిరిజన ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు బిచ్చ నాయక్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ సేవా సంఘం ఉద్యోగ సంఘం యువజన సంఘాలు గిరిజన హక్కులకై మరియు గిరిజనుల సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాటం చేసి గిరిజనులకు ఎక్కడ అన్యాయం జరిగిన ఈ సంఘాలు ముందుండి వారికి న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని ఎలాంటి పక్షపాతం లేకుండా గిరిజనుల ప్రజల కోసం పనిచేయాలని సూచించడం జరిగింది తదానంతరము అక్కడనుండి అంబేద్కర్ చౌరస్తాకు చేరుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాల చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మరియు ఉద్యోగస్తులు మరియు యువకులు పాల్గొనడం జరిగినది.

## ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయండి

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మహాజన్..

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):** ఎమ్మార్పీఎస్ జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలని వనపర్తి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మహాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు నిర్వహించే సమావేశాలకు ముఖ్య అతిథులుగా మందకృష్ణ మాదిగ, కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి లు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఎమ్మార్పీఎస్ఎఫ్, ఎమ్మెస్ ఎఫ్, ఎం ఎస్ పి, ఎం ఈ ఎఫ్, వి హెచ్ పి ఎస్, ఎం ఎల్ ఎఫ్, ఎం జె ఎఫ్, ఎం కె ఎం, ఎం వై ఎఫ్ అన్ని అనుబంధ సంఘాల నాయకులు సీనియర్ కార్యకర్తలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గంధం గట్టయ్య, మీసాల నాగరాజు, పెరుమాళ్ళ రామ కృష్ణ, గంధం మహేష్ తదితరులు పాల్గొన్నారు



# శరవేగంగా రోడ్డు పనులు





**ఫోకస్ న్యూస్, రాయికోడ్ రిపోర్టర్ పి.మధుకర్ రెడ్డి- ఫిబ్రవరి 12 (నేటి ఫోకస్ న్యూస్):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 50 రోజులలో ఆగిపోయిన రోడ్డు పనులు మళ్ళీ పునః ప్రారంభించారు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నరసింహ ఆదేశాల మేరకు ఇచ్చిన మాట మేరకు అందోల్ నియోజకవర్గం లో అన్నీ గ్రామాలలో రోడ్డు పనులు జరుగుతున్నాయి. ఘత ప్రభుత్వం లో ఎక్కడ చూసిన రోడ్డు బాగా ఉండేవి కావు వర్షం కాలం లో మరి దారుణంగా ఉండేవి రోడ్డు కారణ%శ% గా చిన్న పిల్లలు స్కూల్ %౦% పోవడానికి చాలా ఇబ్బందిగా ఉండేది వాళ్ళు సగం రోజులు స్కూల్ కి వెళ్లే వారు కారు అలాగే రాయిపల్లి రోడ్డు కూడా వేగంగా జరుగుతుంది ఇక్కడ పరిసర ప్రాంతం దగ్గర కావడం తో రియల్ వ్యాపారం బాగా జరిగింది కానీ గత 2 సంవత్సరాలనుండి రోడ్డు కారణంగా భూములు ధరలు పెరగలేదు మళ్ళీ రోడ్డు బాగా అవుతుండటంతో భూములు ధరలు పెరుగుతాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు నిశ్వార్థమైన నాయకుడు దామోదర రాజ్ నర్సింహా స్థానిక నాయకులు పేర్కొన్నారు అల్లదుర్గ్ నుండి రాయికోడ్ %ఇ% వరకు మరియు కంకోల్ అన్ని గ్రామాల రోడ్లు పనులు త్వరగా పూర్తి అవుతుయని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నర్సింహా హామీ ఇచ్చారు.






## పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవిని కలిసిన సామాజిక వేత్త మూసా ఆలీ ఖాన్..

**మిర్యాలగూడ ఫిబ్రవరి (నేటి ఫోకస్ న్యూస్) :**

మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్ పురస్కారం రావడంతో చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం తో పాటు సేవా కార్యక్రమాలు చేస్తున్న మెగాస్టార్ చిరంజీవి అభిమాను లకు చిరంజీవిని కలిసే అవకాశాన్ని చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ కల్పించడం జరిగిందని సామాజిక వేత్త నిర్మాత మూసా అలీఖాన్ అన్నారు. అందులో భాగంగా మిర్యాలగూడ నుంచి తనకు ఆహ్వానం అందిందని మూసా ఆలీ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా మూసా అలీ ఖాన్ మాట్లాడుతూ ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తున్న చిరంజీవిని కలవడం ఎంతో తృప్తిని చ్చిందని, మెగాస్టార్ అభిమానులు చిరంజీవి స్ఫూర్తితో భవిష్య త్తులో ఇంకా ఎన్నో సేవాకార్యక్రమాలు చేస్తామని, మిర్యాల గూడ నుంచి తనను ఆహ్వానించి న స్వామి నాయుడు మరి యు చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్‌కు మూసా ఆలీ ఖాన్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పట్టణ ప్రముఖులు, కళాకారులు, చిరంజీవి అభిమానులు మూసా ఆలీ ఖాన్‌ను అభినందనలు తెలిపారు.

# గురుకుల ఉద్యోగుల నిరసన గళం

## నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు



**నకిరేకల్ ఫిబ్రవరి 12 (నేటి ఫోకస్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వివిధ గురుకులాలలో పనిచేస్తున్న ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురుకుల జాయింట్ యాక్షన్ కమిటీ జే.ఏ.సీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం తెలంగాణా సాంఘిక సక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల నకిరేకల్ (బాలురు) జిల్లా నల్లగొండ. బాలుర గురుకులం లో ఉద్యోగస్తులు అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు భోజన విరామ సమయంలో కళాశాల గేటు వద్ద ఎండలో నిలుచొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముక్తకంఠంతో తమ సమస్యలను ప్రభుత్వం సానుభూతితో ఆలోచించే దిశగా అడుగులు వేయాలని వారు కోరారు. ప్రధానంగా నూతన నియామకాల కంటే ముందుగానే ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచాలి. గురుకుల ఉపాధ్యాయులకు ఫ్యారిటీ స్కేల్ ను వర్తింపచేయాలి. జీవో నెంబర్ 317 కు తక్షణమే పరిష్కారం చూపించాలి. అన్ని గురుకుల సంస్థలను ఒకే యాజమాన్యం కిందికి తెచ్చి ప్రభుత్వం జీవోను తప్పకుండా అమలు చేయాలి. డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా నియమకం పొందిన వారికి పే మరియు సర్వీస్ ప్రొటెక్షన్ అమలు చేయాలి అని కోరారు.

## శివ భక్త మార్కండేయ చిత్రపటానికి పూలామాల

**ఉమ్మడి మెదక్ (నేటి ఫోకస్ న్యూస్) భామిని రఘుపతి**

నేడు శ్రీ శివ భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని నర్సాపూర్ మండలంలోని రెడ్డిపల్లి పద్మశాలి కుల బంధువుల అధ్వర్యంలో జండ ఆవిష్కరించి శివ భక్త మార్కండేయుడు చిత్రపటానికి పూలామాలవేసిభక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమాలు నిర్వహించి శ్రీ శివ భక్త మార్కండేయుడు చరిత్ర గురించి వివరించి చెప్పడం జరిగింది తదుపరి గ్రామంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న శివ భక్త మార్కండేయ ఆలయం యొక్క కడప ( ద్వారబంధనములు) శ్రీ సహస్రొల్ల దత్త రామ శర్మ ఖాజీపేట పంతులు వారి శాస్త్రొక్తతో ఆలయ కమిటీ వారి ఆధ్వర్యములో బిగించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మ్యకల జయరాములు జిల్లా పద్మశాలి అధ్యక్షులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో గ్రామ పద్మశాలి సంఘ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, సభ్యులు మరియు పద్మశాలి కుల బంధువులు గ్రామ పెద్ద లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసినారు.






# పటాన్‌చెరు పద్మశాలి సంఘం

## నూతన కార్యవర్గం ఎన్నిక

**ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్-భామిని రఘుపతి**

జై మార్కండేయ జై పద్మశాలి ఈరోజు మన పటాన్చెరువు పద్మశాలి సంఘంకు నూతన కార్యవర్గం ను ఎన్నుకోవడం జరిగినది ఇట్టి కార్యక్రమం లో అధ్యక్షులుగా మళ్లీ సీతా వైద్యం కిషోర్ గారికి పద్మశాలి కుల బాంధ వులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నుకున్న సందర్భంగా పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం తరవునుంచి మార్కండేయ స్వామి జయంతి ఉత్సవం జరుపుకుంటూ ఇట్టి కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాల్గొంటూ నూతన కార్యవర్గం పటాన్చెరు పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు (సీతా వైద్యం కిషోర్ నేత)( వై వెంకటరమణ ప్రధాన కార్యదర్శి)(ఎన్ వి సత్యనారాయణ ప్రధాన సలహాదారుడు)( చీత జ్ఞానేశ్వర్ ఉపాధ్యక్షుడు)( జక్కు సంగమేష్ ట్రెజరర్)(మాదాస్ రమేష్ జాయింట్ సెక్రటరీ)(దండి వేణుగోపాల్ ముఖ్య సలహాదారుడు)(సగ్గం నరసింహులు)(ఆర్గనైజింగ్ సెక్రటరీ పద్మచంద్రకాంత్)(జాయింట్ సెక్రెటరీ అప్పం శ్రీనివాస్)(ఎన్ వి అరుణ్ కుమార్)(ఆర్గనైజింగ్ సెక్రెటరీ వర్కల బసవలింగం)(కందగట్ల వినోద్)(ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్వి.మురళి)(ఆకు రాతి నాగేశ్వరరావు)( జొన్న మంద్ర గిరిబాబు)(కార్య నిర్వాహకులు భోగ (శ్రీశైలం)(కొత్త ఇంటి సూర్యనారాయణ)(ఎన్ రామదాస్)(భోగ మల్లేశం)(పల్నాటి వెంకటేశం) ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి నూతన కార్యవర్గం కుటుంబ సభ్యులతో సహా అందరూ పాల్గొనడం జరిగినది.



# మెట్‌పల్లిలో గృహజ్యోతి దరఖాస్తుల పరిశీలన

◆ 6వ వార్డు కౌన్సిలర్ కంచె రవి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి.శ్రీనివాస్ జగత్ పల్లి):**

వనపర్తి మునిసిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు మెట్టుపల్లి పరిధిలోగల రంగం గడ్డ, తండాలో గృహజ్యోతికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను స్థానిక కౌన్సిలర్ కంచె రవితోపాటు సంబంధిత అధికారులు ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. సోమవారం ఇంటింటికి తిరిగి గృహ జ్యోతి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులతో ఆధార్ రేషన్ కరెంట్ బిల్ పేపర్లను పరిశీలించి అర్హుల జాబితాలో చేర్చినట్లు కౌన్సిలర్ కంచె రవి తెలిపారు. ఇంకా ఎవరైనా తప్పిపోతే నేడు కూడా ధ్రువపత్రాల పరిశీలన చేస్తామని ప్రతి ఒక్కరూ గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెల్పర్స్ వెంకటయ్య, కిరణ్ కాలనీవాసులు గోకం చంద్ర, జనార్దన్ నాయక్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మూవీ, టీవీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన

# బోనకల్ వాసి శ్రీనివాస్ రాథోడ్

- ప్రత్యర్థికి డిపాజిట్లు గల్లంతు
- శీనివాస్ రాథోడ్‌కు పలువురు అభినందనలు

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,
బోనకల్లు ఫిబ్రవరి 12:






తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ ఎన్నికల్లో పృధ్వీ రాజ్ ప్యానల్ లో వైస్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన బోనకల్ వాసి శ్రీనివాస్ రాథోడ్ ప్రత్యర్థిపై 244 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. ప్రత్యర్థికి డిపాజిట్లు కూడా రాకపోవడంతో రాథోడ్ ను పలువురు సినీ ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ... తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ 2012లో స్థాపించబడిందని అప్పటినుండి యూనియన్ కు తనకు చేతనేనంత సేవ చేసుకుంటున్నారని గతంలో ఈసీ మెంబర్గా మరియు వైస్ ప్రెసిడెంట్ గా యూనియన్ కు సేవలందించాలని, సేవలను గుర్తించిన యూనియన్ సభ్యులు ఇంత భారీ మెజార్టీ ఇవ్వడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. 1200 మంది సభ్యులు ఉన్న యూనియన్ లో 757 ఓట్లు ఉన్నాయని అందులో ఈ ఎన్నికల్లో 513 ఓట్లు పోలైనయని పోలైన వాటిలో 343 ఓట్లు సాధించి ఘన విజయం సాధించడం జరిగిందని రాథోడ్ తెలిపారు. యూనియన్ ప్రెసిడెంట్ గా ఎ.రాజశేఖర్ (శుభోదయం సుబ్బారావు) గెలుపొందారని అన్నారు. ఈ సందర్భంగా పృధ్వీరాజ్ మాట్లాడుతూ.. 21 సభ్యులు పోటీ చేయగా 20 మంది గెలుపొందారని ప్రత్యర్థి ప్యానల్ ఎన్ని కుట్రలు పన్ని అవినీతి ఆరోపణలు చేసిన యూనియన్ సభ్యులు మాత్రం మా ప్యానల్ కు బ్రహ్మరథం పట్టారని యూనియన్ అభివృద్ధి కొరకు రాబోయే రోజుల్లో ప్రణాళిక చేస్తామని అన్నారు. యూనియన్ కు రాథోడ్ చేసిన సేవల వల్లే భారీ మెజార్టీ లభించిందని పృధ్వీరాజ్ తెలిపారు. శ్రీనివాస్ రాథోడ్ గెలుపును కోరుతూ బోనకల్ గ్రామం నుండి మాజీ జడ్పిటిసి బానోతు కొండ, మాజీ ఎంపీపీ చిట్టి మోదు నాగేశ్వరరావు, కలవల లక్ష్మీనారాయణ, రంగా జనార్ధన్, మన్నెపూడి మదన్, బోనకల్ ఎస్సీ కాలనీ వాసులు పవన్, ఈశ్వర్, శ్రీను, బాబు తదితరులు హైదరాబాద్ సారధి స్టూడియోకెళ్ళి శ్రీనివాస రాథోడ్ గెలుపొందే వరకు ఉండి అభినందించారు.



## మండలంలో డా.కోట రాంబాబు విస్తృత పర్యటన

- పలు ఆశీర్వాదాలు... పలు పరామర్శలు..

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్
బోనకల్లు ఫిబ్రవరి 12:

మొదటిగా బోనకల్ మండలం మోటమర్రి గ్రామంలో నంద్రు పురుషోత్తం కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేసి నూతన వస్త్రాలను కానుకగా అందించారు.అనంతరం రావినూతల గ్రామంలో లావూరి తిరుపతి నాయక్, నాగేంద్ర ల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పెద్దబీరువల్లి గ్రామంలో పేరబత్తిని కరుణశ్రీ, హేమంత్ కుమార్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అదే గ్రామంలో ఇటీవలే రోడ్ ప్రమాదంలో మరణించిన యంగ్రాతి వెంకటేశ్వర్లు దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటా అని ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందించారు.అనంతరం మధిర మండలం మల్లారం గ్రామంలో కరివేద కోటయ్య ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశధిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమాల్లో డా.కోట రాంబాబు వెంట వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లోక శాంతి కోసం తిరుమలకు పాదయాత్ర

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్
(జి.శ్రీనివాస్ జగత్ పల్లి):

లోక శాంతి కోసం హైదరాబాద్ నుంచి తిరుమలకు పాదయాత్ర చేస్తున్న అరుంధతి గట్టుమీద రంగాచార్య స్వామికి వనపర్తి ప్రజల నుంచి ఘన స్వాగతం పలికి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నేడు నిర్వహించే కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు అయ్యలూరి రఘునాథాచార్యులు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి శిష్యులు అరుంధతి గట్టు మీది రంగాచార్య స్వాములవారు చేపట్టిన పాదయాత్రలో ప్రతిరోజు విడిది చేసే గ్రామంలో లేక సమీపంలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో స్వామివారి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తూ పాదయాత్ర కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే నేడు జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులను అనుగ్రహిస్తూ పాదయాత్రను విజయవంతం చేసేందుకు కళ్యాణాన్ని ఇక్కడ నిర్వహిస్తున్నామని తెలిపారు. పాదయాత్రలో స్వామితో పాటు మరో



80 మంది భక్తులు వారిని అనుసరిస్తున్నారని వారం దరికీ తిరుమల కన్స్ట్రక్షన్స్ నిర్వాహకులు తిరుమల మహేష్ అన్న ప్రసాదం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. కళ్యాణ ఏర్పాట్లను వికాస తరంగిణి, గోదాభక్త బృందం ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు వివరించారు.




## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్
- రెడ్‌క్రాస్ ఛైర్మన్ చిత్రపటానికి ఘన నివాళులు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి. శ్రీనివాస్ జగత్ పల్లి):

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్ లో ఆర్డీవో పద్మావతి, జడ్పి సిఈఒ రామ మహేశ్వర రెడ్డితో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా వెనువెంటనే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. అంతకుముందు ఇటీవల ఆకస్మిక మృతి చెందిన రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి ఖాజా ఖుతుబుద్దిన్ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఫిబ్రవరి 6 న మరణించిన ఖుతుబుద్దిన్ 2002 లో తహశీల్దార్ గా ఉద్యోగ విరమణ చేసి అప్పటి నుండి ఉమ్మడి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా తన సేవలు కొనసాగించారని గుర్తు చేశారు. ఉద్యోగులు అందరూ కుతుబుద్దిన్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యం పదిలం..

- జడ్పీ వైస్ ఛైర్మన్ వామన్ గౌడ్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి. శ్రీనివాస్ జగత్ పల్లి)

ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని జడ్పీ వైస్ ఛైర్మన్ వామన్ గౌడ్ అన్నారు. కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో సోమవారం మోజర్ల ఉద్యాన కళాశాల ప్రొఫెసర్ (యూనిట్ ఇంచార్జ్) బేబీ రాణి అధ్యక్షతన కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి వామన్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యతో పాటు జాతీయ సేవ చేయడం అభినందనీయమని అన్నారు. వారం రోజులపాటు గ్రామంలో నిర్వహించే జాతీయ సేవా కార్యక్రమాన్ని రైతు వేదికలో ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ వ్యవసాయం చేసుకునే రైతులు భూసార పరీక్షలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నేలల స్వభావాన్ని బట్టి భూసార పరీక్షలు చేసి తగిన మోతాదులో నేలలకు సారాన్ని ఇచ్చే ఎరువులు అందిస్తే మంచి దిగుబడులు వస్తాయని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ఆకాష్ మాజీ సర్పంచ్ గాదం రాణి పరమేష్ పంచాయతీ సెక్రటరీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

